**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.12.2018.**

# బాలల న్యాయ చట్టం-బాలల సంరక్షణపై నగర పోలీసు సిబ్బందికి అవగాహనా సదస్సు

విజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీ సిహెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, విజయవాడ సి.టి.సి డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో ది.22.12.2018న బందరు రోడ్డులోని వ్యాస్ కాంప్లెక్స్‌లో విజయవాడ నగర పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ జువెనైల్ పోలీసు యూనిట్ అండ్ చైల్డ్‌లైన్-1098 వారి సహకారంతో, చైల్డ్ వెల్ఫేర్ పోలీసు ఆఫీసర్స్-(సి.డబ్ల్యూ.పి.ఒ)లకు "బాలల న్యాయ చట్టం-బాలల సంరక్షణ" అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించడం జరిగినది. ఈ వర్క్‌షాపులో విజయవాడ నగరంలోని ఏసిపిలు-3, ఇన్‌స్పెక్టర్‌లు-16, ఎస్.ఐలు-14, ఎ.ఎస్.ఐలు-10, హెచ్.సిలు-6, పిసిలు-8 మొత్తం-60 మందికి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా డిఎల్ఎస్ఎ-న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ పి.ఆర్.రాజీవ్ గారు ముఖ్యఅతిధిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ....బాలల రక్షణ-సంరక్షణలో పోలీసు పాత్ర కీలకం అని, ప్రతి పోలీసు బాలల రక్షణ-సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బాలల సంరక్షణ ధేయంగా జె.జె యాక్ట్ ప్రకారం మరియు అనుభవం-మానవత్వంతో బాలలు సంరక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జె.జె యాక్ట్ ప్రత్యేకతలను గురించి వివరించడం జరిగింది.

కృష్ణాజిల్లా సి.డబ్ల్యూ.సి చైర్మెన్ శ్రీ బి.వి.ఎస్.కుమార్ మాట్లాడుతూ....ఆలనా, పాలనా కావలసిన పిల్లల రక్షణపై సి.డబ్ల్యూ.సి ఉన్నదని అందరూ బాలల సంరక్షణకై భాధ్యతగా ఉండాలని, ఆపదలో ఉన్న బాలలను ఆదుకోవాలని కోరారు.

జె.జె.బి మెంబరు శ్రీ జక్కాల జయరాజు గారు మాట్లాడుతూ బాలలు ఎక్కువగా పరిస్థితుల ప్రభావంతో నేరాలకు అలవాటు పడుతున్నారిని బాలలను ప్రేమతో ఆదరించాలని ఆయన కోరారు.

సి.టి.సి ఏ.సి.పి శ్రీ ఎస్.వెంకటరావు గారు అధ్యక్షతన వహించి మాట్లాడుతూ...అందరం కలసి పని చేసి "విజయవాడను బాలల స్నేహ నగరంగా తీర్చి దిద్దాలని" కోరారు. అందకు పోలీసు పాత్ర కీలకం అని, పోలీసుశాఖ అన్ని బాలల సంరక్షణకై ఉన్న శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీ అరవ రమేష్, సెంటర్ కో-ఆర్డినేటర్ శ్రీ ఎస్.జాకబ్‌రాజు, డి.పి.ఒ శ్రీ కె.బాస్కర రావు, డి.సి.పి.ఒ శ్రీ సిహెచ్.విజయ్ కుమార్, సి.డబ్ల్యూ.సి మెంబర్లు శ్రీ ఎల్.ఫ్రాన్సిస్, డా॥ ఎఫ్.ఆర్. ఇగ్నేషియస్, విజయవాడ నగరంలోని ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్‌లు, సి.డబ్ల్యూ.ఒలు మరియు పోలీసు సిబ్బంది, చైల్డ్‌లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --